


# నవభూమి

## జిల్లా అనుబంధం

05 జులై,2025 శనివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు

# దొడ్డి కొమరయ్య

### ❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,విముక్తి పోరాటాన్ని చేసిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య,లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి అగ్రభాగంలో నిలవాలి

## వ్యాపార విస్తరణ చర్యల్లో

### ❑ కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి

**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** ఇప్పటివరకు బొగ్గు, థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో రాణిస్తున్న సింగరేణి సంస్థ రాబోయే కాలంలో తన వ్యాపార విస్తరణ చర్యలను కీలక ఖనిజాలు,అరుదైన భూ మూలకాల (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉత్పత్తి రంగంలోనూ చేపట్టి దేశంలో అగ్రగామిగా నిలవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖకు చెందిన ప్రముఖ పరిశోధన విస్తరణ సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ (ఎన్.ఎఫ్.టి.డి.సి) తో కీలక ఖనిజాలు, అరుదైన భూ మూలకాల పరిశోధన, ఉత్పత్తిపై సింగరేణి కాలరీస్ కంపెనీతో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న దేశ అవసరాల రీత్యా కీలక ఖనిజ రంగంలోకి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేశించాల్సిన అవసరం ఉందని, కీలక ఖనిజాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు సహకరించాలన్నారు. సింగరేణి సంస్థ లో గల కొన్ని ఓపెన్ కాస్ట్ గనులలోను, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొన్ని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు కనుగొనడం జరిగిందని, దీనిపై మరింత విస్తృత పరిశీలన జరిపి ఈ మూలకాలను వెలికి తీసే ప్రక్రియ కోసం ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సూచన మేరకు ఇప్పటికే కీలక ఖనిజ రంగంలోకి సింగరేణి సంస్థ ప్రవేశించడానికి నిర్ణయించిందని, కన్సల్టెన్సీ ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గనుల శాఖ జాయింట్ సెక్రెటరీ వివేక్ కుమార్ బాజ్ పేయి మాట్లాడుతూ ఖనిజ్ విదేశ్ ఇండియా లిమిటెడ్ ద్వారా సింగరేణి విదేశీ విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పి%ు%పి),గౌతమ్ పొట్రు (పర్సనల్), ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధి జిల్లా

# పోలీసుల లక్ష్యం

### ❑ ఎస్పి రోహిత్ రాజు





**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మిదేవిపల్లి మండలంలోని గంగమ్మ కాలనీ గుత్తికోయ గ్రామంలో లక్ష్మీదేవిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 27 కుటుంబాల వారికి దుప్పట్లు, దోమ తెరలను పంపిణీ చేశారు. విద్యుత్, మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మద్దె గుంపుకు చేరుకొని అక్కడ నివసిస్తున్న ఆదీవాసీ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి, ఎస్సై కార్తీక్, లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యమైన బయోచార్ తయారీ

### ❑ కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టేముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు మరియు కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్‌లో (%ుశీజూ-ాశ్ ఖజూునతీఖుట్%) పద్ధతిలో బయోచార్ తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించు కోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి, ఎంపీడీవో సుజాతనగర్ తహసీల్దార్ ఈసి రాజు, ఏ డి ఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, పాల్గొన్నారు

## విత్తనాల సేకరణలో రామవరం, కూలీ లైన్ హైస్కూల్ ప్రథమ ద్వితీయ స్థానాలు



**రామవరం జులై 4 నవభూమి ప్రతినిధి:** విద్యార్థుల్లో పర్యావరణం - పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు రూ.1000 మండల స్థాయి విజేతలకు రూ.5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి రూ.50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకం - వాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ వినూత్న%శీ%గా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 కేజీల విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు,ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు

## ఐదు క్వింటాళ్ల రేషన్ సన్న బియ్యం పట్టివేత



**జూలూరుపాడు, జూలై 04 (నవభూమి ప్రతినిధి)-** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయబడుతున్న విషయం విదితమే. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ వలన రేషన్ పక్కదారి పట్టి తిరిగి రీ సైకిల్ ద్వారా మార్కెట్ లో వస్తున్నాయి.వాటిని ప్రజలు అధిక ధరకు కొనుగోలు చేసి నష్ట పోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖర్చుకు వెనుకాడకుండా ప్రతిష్టాత్మకంగా రేషన్ షాప్ లకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు.ఎట్టి పరిస్థితుల్లో బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు గైకొనాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఐనప్పటికీ దళారులు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు.స్థానిక ఎస్సై బాదవత్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం దాడి చేసి బియ్యం తరలిస్తున్న దళారిని పట్టుకొన్నారు. వివరాలు ఇలా వున్నాయి.సుజాతనగర్ మండలం చింతల తండా గ్రామానికి చెందిన మాలోతు వినోద్ కుమార్ అనే వ్యక్తి మండల పరిసర ప్రాంత గ్రామాలలో లబ్ధిదారుల వద్ద నుండి తక్కువ రేటుకు బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు తన యొక్క బజాజ్ అప్పి ట్రాలీలో గుండ్లరేవు గ్రామం నుండి సుజాతనగర్ వైపు తీసుకుని వెళుచుండగా మార్గమధ్యలో బేతాళపాడు గ్రామం వద్ద జూలూరుపాడు ఎస్సై రవి బియ్యం లోడుతో వెళ్తున్న ట్రాలిని తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నాయి.అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం విలువ సుమారు 11,000 రూపాయల వరకు ఉంటుంది.బజాజ్ ట్రాలీని స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

■ **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, జూలై -04 నవభూమి ప్రతినిధి:** మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు
తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు.

# విద్యార్థులకు పూర్వ విద్యార్థి వితరణ

■ **అభినందించిన ఉపాధ్యాయులు**






**కల్లూరు, నవభూమి, జూలై 4:** కల్లూరుకు చెందిన మేచర్ల రాధా (మెదక్ ఎక్సైజ్ సీఐ) తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు చేయూత ఇవ్వాలనే ఆకాంక్షతో తరలివచ్చారు. మండలంలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 70 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు గ్లాసులను పంపిణీ చేసి, వారికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని రాధా అక్కయ్య మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గ్లాసులు ప్లేట్లు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాధా మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించి , వాటి అనర్ధాలను వివరించారు. మాదకద్రవ్యాల జోలికి పోరాదని, మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రాధను, తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్ రావు, ఉపాధ్యాయులు ఎండి మౌలాలి, జ్యోతి, సర్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర వీళ్ళ మోహన్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి

■ **ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ**





**ఇల్లెందు జులై 4 నవభూమి ప్రతినిధి:** ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు గురువారం ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని స్థానిక 18వ వార్డు పరిధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహాసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త డోకుపర్తి అంజయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక ప్రజాసేవా కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారు అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, నరేంద్రుల అను, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, వాసవి క్లబ్ అధ్యక్షులు, కోశాధికారి బోనగిరి బోనగిరి రవికిరణ్, నాగరాజు, జొన్నల ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న నరేష్ రెడ్డి





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 04-** మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో శుక్రవారం జరిగిన మల్యాల సతీష్ కుమార్తె కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు వారికి నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ మాజీ సొసైటీ డైరెక్టర్ గంధసిరి వీ రన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్ రెడ్డి మాజీ వార్డు మెంబర్ వీరన్న గంధసిరి వెంకన్న నాగయ్య మాజీ సొసైటీ చైర్మన్ మల్లారెడ్డి గంధసిరి సత్యం వీరేష్ పాల్గొన్నారు

# వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు నిర్వహించిన కాపు సంఘం నాయకులు



**అశ్వారావుపేట టౌన్ జూలై 4 నవభూమి:** అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, బండారు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, పాశం రామారావు, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్ర, సంజయ్, చిలకలు గండి ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు నరాల శ్రీనివాసరావు, యూత్ నాయకులు దండా బత్తుల నరేష్, మద్దాల నాగేశ్వరరావు, బండి సురేష్, కొట్టే శ్రీనివాసరావు, ఉపేంద్ర, కెల్లా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

**జూలురుపాడు, జూలై 04 (నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలహీన వర్గాల ప్రతినిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కోసి మిఠాయిలు పంచుకున్నారు.యువకులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామి శెట్టి నాగేశ్వర రావు,రాంబాబు,బాపట్ల వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, మందా బాబు,కొలిపాక వెంకటేశ్వర్లు, శిరంశెట్టి రామారావు,భూపతి రావు, పెంటికల వీరబాబు తది తరులు పాల్గొన్నారు.



# టిడిపి ఖమ్మంరూరల్ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ మృతి

## ■ ఘననివాళులర్పించిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు







**ఖమ్మంరూరల్, నవభూమి, జూలై 4:** తెలుగుదేశం పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం పోస్టు మార్టం అనంతరం వారి పార్థివ దేహాన్ని ముందుగా జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సందర్శనార్థం వుంచారు. పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ భౌతిక కాయంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. వారి మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని, వారు పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. తదుపరి భారీ ఊరేగింపు మధ్య వారి స్వగృహం నాయుడుపేట తీసుకెళ్ళారు. నాయకులు, కార్యకర్తలు సందర్శించి ఘననివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్ , గుత్తా సీతయ్య, గడిపూడి వెంకటేశ్వర్లు, రూరల్ నాయకులు కొప్పుల నాగేశ్వరరావు , పలసం వెంకటేశ్వర్లు , క్రిష్ణయ్య సుందర్ రామిరెడ్డి, మందపల్లి కోటేశ్వరరావు, పాలడుగు క్రిష్ణ ప్రసాద్, చుండూరు రాజరాజేశ్వరి, తాత సుధాకర్, నల్లమాసమల్లయ్య, అరెకట్లకొండలరావు, నామాప్రసాద్, రావుట్ల సత్యనారాయణ, నాగార్జున శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, నరాటి బాలక్రిష్ణ, గార్ల సైదులు, తాడిశెట్టి స్వాతి, ఉపేందర్ , చావా రామారావు, చావా అజయ్ నల్లమోతు సత్య నారాయణ, కర్నాటి అశ్వనీ కుమార్, కర్నాటి శీతారాములు, బోడేపూడి రవి ఉన్నం శ్రీనివాస్, మందపల్లి రజని, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమం

## ■ పెద్ద ఎత్తున బయలు దేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం జులై 4 నవభూమి:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సూచనల మేరకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరు కానున్న సందర్భంగా శుక్రవారం అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించబోయే జై భీమ్ జై బాపూ జై సంవిధాన్ సభకు భారీగా బయలుదేరిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ యొక్క కార్యక్రమానికి బయలుదేరిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, గాదె ప్రతాపరెడ్డి, బట్టా సత్యనారాయణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, బరాసు సంపత్, మచ్చా నరసింహారావు, ఎస్కే మోసిన్, మల్లెం కరుణ్, గొల్లపల్లి నరేష్ కుమార్, ధరావత్ హర్ష, వేముల విజయ్, కందుల లక్ష్మణ్, భూతం వెంకన్న, చింత రవి, కోంద్రు నాగేశ్వర రావు, రావులపల్లి నరసింహారావు, కమ్మాల వెంకన్న, కమ్మాల పుల్లయ్య, కమ్మాల వెంకన్న, సోడే వెంకటేశ్వర్లు, గుడ్ల వెంకన్న, కాళిదాసు, లక్ష్మణ్ చారి, సబ్బా పిచ్చయ్య, కంట్లమయ్య గౌడ్, పర్సిక తిరుపతయ్య, కలేటి రామకృష్ణ, యన్నా సంగీతరావు, వల్లేపోగు బాబు, ఊకె వెంకటేశ్వర్లు తాళ్లూరి సత్యనారాయణ, బొల్లం ఐలయ్య, కోలా శశికాంత్, బేతం నరసింహారావు, చాపా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జాస్తిపల్లిలో ఘనంగా పీర్ల ఊరేగింపు

## ■ మొక్కులు చెల్లించుకున్న మల్లెంపాటి శ్రీనివాసరావు



**కామేపల్లి,నవభూమి,జూలై 4 :** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మొహరం వేడుకలను పురస్కరించుకొని గ్రామ పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్ర వారం గ్రామ పురవీధుల్లో పీర్లను ఊరేగించారు.పీర్లను సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెంపాటి శ్రీనివాసరావు,గ్రామంలోని యూత్ సభ్యులు,ప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, ముస్లిం సోదరులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.మేళ్ల తాళాలతో డప్పు వాయిద్యాలతో పీర్లను ఊరేగించారు. ఆనందోత్సాహంతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.దీంతో గ్రామంలో కోలాహలం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మొహరం పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## కేశవపురంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం









**తల్లాడ, నవభూమి, జూలై 4:** తల్లాడ మండలంలోని కేశవపురం గ్రామంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు. టిఆర్ఎస్ నాయకులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మహానదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు

### - 50 వేలు జరిమానా

**ఖమ్మం, క్రైం, నవభూమి, జూలై 4 :** బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఎఫ్ టి సి టూ ఖమ్మం, గౌరవ న్యాయమూర్తి కె. ఉమాదేవి గారు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఐఆర్ఎస్ఏడి వాదించారు. విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ ఎం.రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు

# భయం గుప్పిట్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

- కూలేందుకు సిద్ధంగా ఉన్న రెవిన్యూ కార్యాలయం
- నూతన కార్యాలయం కోసం ఎదురుచూస్తున్న మండల ప్రజలు











**తిరుమలాయపాలెం నవభూమి జూలై 04-** మండల కేంద్రంలోని తిరుమలాయపాలెంలో ప్రజలకు రెవిన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం తాసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించింది ప్రస్తుతం ఆ కార్యాలయం కూలేందుకు సిద్ధంగా ఉంది ఆ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే రెవెన్యూ ఉద్యోగులు భయం గుప్పెట్లో పెట్టుకొని రోజుకో గండంగా విధులు నిర్వహిస్తున్నారు రికార్డు రూమ్ లో కూర్చొని పని చేద్దామంటే పైపెచ్చులు ఊడిపడి మనుషుల మీద పడే అవకాశం ఉండటంతో రెవెన్యూ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఆయా గ్రామాల నుండి భూమి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులు వర్షం వస్తే పైనుండి స్లాపు కురుస్తుండడంతో నాన్న అవస్థలు పడవలసి వస్తుంది .గత కొన్ని రోజులుగా కార్యాలయాన్ని మార్చుతున్నామని ఆర్ అండ్ బి అధికారులు గ్రామంలో ఓ ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ఇంటిని కొలతలు కొలిచి వెళ్లిపోయారు. సదరు ఇంటి యజమాని రెవెన్యూ కార్యాలయానికి సరిపోయే విధంగా భవనాన్ని నిర్మించాడు కానీ ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు రెవెన్యూ మంత్రిగా ఉన్న పాలేరు నియోజకవర్గ శాసనస భ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బహిరంగ సభకు వెళ్తున్న బస్సును కాంగ్రెస్ జెండా ఊపి

## ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్





**తిమలయపాలెం నవభూమి, జులై 4 :** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి తిమలయపాలెం మండలం నుండి బయలుదేరిన పార్టీ శ్రేణుల బస్సును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు . ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సారథ్యం లో భాగంగా గ్రామ .మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, వార్డ్ నాయకులు,ముఖ్య కార్యకర్తల సమ్మేళనానికి మండలం నుండి ప్రతి గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరారు. తిరుమలాయపాలెం మండలం నుంచి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల నాయకులు గ్రామస్థాయి అధ్యక్షులను సభకు తరలించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి.మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ . కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పోట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ మందడి ఇజ్రాయిల్ గొల్ల లింగయ్య చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య కొండ బాల కిషన్ రావు బాలాజీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్



**జూలూరుపాడు, జూలై 04 (నవభూమి ప్రతినిధి)-** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే పద్ధతిలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని సి పి ఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సి ఐ టి యూ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లేబర్ కోడ్ ల స్థానంలో కార్మిక చట్టాలను కొనసాగించాలని ఆయన అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం శర వేగంగా సంస్కరణలు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. చికాగో నగర అమరవీరుల సాక్షిగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుంటే నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని కార్మికుల మీద రుద్దాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికే అంగన్ వాడి, ఆశా, గ్రామపంచాయతీ అసంఘటిత రంగ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందన్నారు. భారత దేశ వ్యాప్తంగా ఉన్న 40 కోట్ల మంది కార్మికులు ఈ నెల 9న జరిగే సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమ్మెలో మండలంలోని సంఘటిత సంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా కార్య కర్తల సంఘం జిల్లా నాయకురాలు పూనెం ఝాన్సీ గ్రామపంచాయతీ జిల్లా నాయకులు భూక్య ఈర్యా, అంగన్ వాడి నాయకురాలు సీతా మహా లక్ష్మి,నీలిమ,మణి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యాసా నరేష్,కెవిపిఎస్ మండల నాయకులు గార్లపాటి వెంకటి,రైతుసంఘం నాయకులు బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన రైల్వే చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి



**గార్ల, నవభూమి, జూలై 4 :** భారతీయ రైల్వే శాఖ ఇటీవల రైల్వే టికెట్ ఛార్జీలను పెంచి ప్రయాణికులపై భారాన్ని మోపిందని వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం అధ్వర్యంలో శుక్రవారం గార్ల రైల్వే స్టేషను ఎదుట ప్రయాణికులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ రైళ్లలో సెకండ్ క్లాస్ ప్రయాణికులకు దూర ప్రయాణాలకు కిలోమీటరుకు ఒక పైసా చొప్పున,అన్ని ఏసీ కోచ్‌లలో కిలోమీటరుకు రెండు పైసల చొప్పున ఛార్జీలు పెంచి రైల్వే ప్రయాణికుల నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.సూపర్‌ఫాస్ట్, రిజర్వేషన్ చార్జీలను యధావిధిగా ఉంచి,నిరంతరం పేదలు ప్రయాణించే రైళ్ల చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసమని కేంద్ర ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు.రైల్వే శాఖ ను ప్రైవేట్ పరం చేసే కుట్రలో భాగంగానే చార్జీలు పెంచాలని ఆరోపించారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను రద్దు చేసి పేద,మధ్యతరగతి కి చెందిన ప్రజలపై భారాన్ని తగ్గించాలని లేకపోతే రైల్వే ప్రయాణికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈ అందోళనలో సిపిఎం మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు,యం.నాగమణి,మండల కమిటి సభ్యులు సిహెచ్ ఎల్లయ్య, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, బి.నరేష్,బి.ఝాన్సీ, ప్రవీణ్,కోటయ్య,రమేష్,సంపత్,నరేష్,ప్రసాద్,రైల్వే ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## లగడపాటి రమేష్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ






**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరంలో పాల్గొన్న వికాస తరంగిణి సభ్యులు,వివిధ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో మొక్కల అందజేశారు.వారందరికీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు

## మహిళలు సాయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**రాజేంద్రనగర్, జులై 4 నవభూమి) :** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని తాసిల్దార్ కార్యాలయంలో మహిళలకు ఉచితంగా 20 మందికి లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది.

## బహిరంగ సభకు వెళ్తున్న బస్సును కాంగ్రెస్ జెండా ఊపి
## ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్





**తిమలయపాలెం నవభూమి, జులై 4 :** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి తిమలయపాలెం మండలం నుండి బయలుదేరిన పార్టీ శ్రేణుల బస్సును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు . ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సారథ్యం లో భాగంగా గ్రామ .మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, వార్డ్ నాయకులు,ముఖ్య కార్యకర్తల సమ్మేళనానికి మండలం నుండి ప్రతి గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరారు. తిరుమలాయపాలెం మండలం నుంచి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల నాయకులు గ్రామస్థాయి అధ్యక్షులను సభకు తరలించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి.మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ . కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పోట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ మందడి ఇజ్రాయిల్ గొల్ల లింగయ్య చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య కొండ బాల కిషన్ రావు బాలాజీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# త్రివేణి వన మహోత్సవం

**ఖమ్మం, నవభూమి జూలై 4:** గత వారం రోజులుగా త్రివేణి విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతూ ప్రకృతి పట్ల తమకు ఉన్న బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వన మహోత్సవాన్ని జీవిత ఉత్సవంగా భావిస్తారు. వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న నినాదం భూమి తల్లిని కాపాడటం. అందుకే దీనిని వన మహోత్సవం అని పిలుస్తారు. మన భూమికి మరిన్ని చెట్లను నాటడం ఎంత అవసరమో మనందరికీ తెలుసు. ప్రజలు ఇళ్ళు, కార్యాలయం, పాఠశాల, కళాశాలలు మొదలైన వాటిలో చెట్లను నాటాలి అని తెలియజేశారు. త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ పండుగ మన భూమికి, పర్యావరణానికి నేరుగా సంబంధించినది కాబట్టి జరుపుకోవడం చాలా ముఖ్యం. జనాభా చాలా వేగంగా పెరుగుతోంది. మనం అభివృద్ధిలో మునిగి ఉన్నాం కానీ అభివృద్ధి మరియు పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవడంపై శ్రద్ధ చూపడం లేదు. చెట్లు మన పర్యావరణానికి మూలం మరియు అత్యుత్తమ ఫలితాలను తీసుకురావడానికి మనం ఉత్తమ ప్రయత్నాలు చేయాలి అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైంది. మనిషి



మనుగడను చిన్నాభిన్నం చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, వడగాల్పులు సహా ప్రకృతి విపత్తులుతో పాటు మరెన్నో వాతావరణ సమస్యలకు పర్యావరణమే కారణం. మరి అలాంటి పర్యావరణం పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటి బాధ్యతను స్వీకరిస్తామని కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మెకు సహకరించండి

- ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టుపెట్టే కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం
- కార్మిక సంఘాల జిల్లా నేతలు
- పెడరేషన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ర్యాలీ



**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది. ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెడ్డాడు నగేష్, బండారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య జన్మదిన వేడుకలు



**కల్లూరు నవభూమి జూలై 4:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం ఆర్యవైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ దేశంలోనే 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత, ఏడుసార్లు ఆర్థిక మంత్రి పదవి చేపట్టారని అదేవిధంగా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్గా చేయడం రోశయ్య గారి వలన మన తెలుగు వారందరికీ కూడా గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సెక్రటరీ దారా సురేష్, ట్రెజరర్ గౌరవరపు చిన్న కిషోర్, కళ్యాణ మండపం అధ్యక్షులు సంక రాంబాబు, మండల అధ్యక్షులు అనుమల శ్రీనివాసరావు , వేణుగోపాలస్వామి ఆలయ మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రాయల మురళి, జిల్లా విద్యా కమిటీ అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు చారు గుండ్ల వెంకటేశ్వరరావు గారు , లైన్స్ క్లబ్ కోశాధికారి దారా శీను గారు , కళ్యాణ మండపం కోశాధికారి సముద్రాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**కారేపల్లి, నవభూమి , జూలై 4:** కారేపల్లి మండల ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్‌ను టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల తేళ్ల శ్రీనివాస్ తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు గేటుకారేపల్లికి వెళ్ళి మృతుడు తేళ్ల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుమారుడు తేళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, వేగినాటి మాధవరావు, షేక్ జానీపాషా, రవికిరణ్, అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, అదేర్ల నాగరాజు, భయ్యా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ యువజన విభాగ సభ్యులు

**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యకర్తల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన యువత హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్లకు కాంగ్రెస్ యువజన విభాగంతరపున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్య సునీల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ కేడర్‌ను ఏకం చేసి ఉత్సాహభరితంగా ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌గార్లకు యువత తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలోని ఆదర్శాల్ని, రాజ్యాంగ పరిరక్షణకు తీసుకుంటున్న నడకను ఈ సభ ప్రతిబింబిస్తోందని యువత పేర్కొంది

## వనయోగి బాలసాహెబ్ దేశ్ పాండే స్ఫూర్తితో గిరిజన ఆశ్రమ పాఠశాలలు కాపాడుకుందాం

**ములుగు-నవభూమి, జులై 4 :** వీరు జాతీయ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో తన యవ్వన దశలో క్రమశిక్షణ జాతీయభావం అలవారచుకున్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు. మీరు మంచి పుస్తక పఠన ప్రేమికులు జాతీయ భద్రత కోసం అన్యమత ప్రచారం నిషేధం కోసం వనయోగిగా మధ్యప్రదేశ్ లోని జేష్పూర్ కేంద్రంగా పోరాటాలు గిరిజన ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేశారు. గిరిజన విద్యార్థి ద్వారానే వారిలో అభివృద్ధి చైతన్యం సాధ్యమవుతుందని 1952లో వనవాసి కళ్యాణ ఆశ్రమం ఏర్పాటు చేసి అనాదికాలంలో దేశవ్యాప్తంగా వేల ఆశ్రమాలను గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కోసం కృషి చేశారు. శ్రీరామకృష్ణ మరియు స్వామి వివేకానంద స్ఫూర్తితో వనవాసి ఆశ్రమాలు నెలకొల్పారు. గిరిజన ప్రాంతాలలో ప్రజలకు సేవా,భక్తి,ముక్తి మార్గాలు చూపించారు. వనవాసి అభివృద్ధి దేశ ప్రథమ కర్తవ్యం అని నమ్మిన సిద్ధాంతి. గిరిజన ప్రజల దేశంలో గొప్ప సంస్కృతి సంప్రదాయం కలిగి ఉన్నారు. వారి సంస్కృతిని వారే రక్షణ చేసుకునేలా వారిని ఆశ్రమాల ద్వారా తయారు చేయడంలో ఆశ్రమాలను దేశవ్యాప్తంగా నెలకొల్పారు. శగిరిజనులుగా ఈ దేశంలో పుట్టడం వారి వారసత్వ సంస్కృతి వేల్పులు పండగలు గర్వకారణం అన్నారు.


కళ్యాణ్ ఆశ్రమం ద్వారా సూర్యా నికేతన్, ఏకలవ్య క్రీడ కేంద్రాలు, శ్రద్ధ, జాగరణ, గిరిజన గ్రామ రక్షణ కమిటీలు, బల కేంద్రాలు, కళా మండలాలు ఏర్పాటు చేశారు.

వనవాసి ధర్మ నియమాలు

1 సత్యము పలుకుట.
2 ఇతరుల యెడల కరుణ కలిగి ఉండుట.
3 సేవాభావము కలిగి ఉండుట.
4 మానవతను కలిగియుండుట.
5 శాంతి మార్గము.
6 ప్రేమ.
7 కర్తవ్యం.
8 సగానియమాలు పాటించుట.
9 దైవము యెడల నమ్మకము విశ్వాసము కలిగియుండుట
10 ఆచారాలను తప్పక పాటించుట.

ఇలాంటి గుణగణాలు కలిగి ఉండడం ఇది మానవ ధర్మము, మానవుల సంపూర్ణ వికాస నిర్మాణముకు తయారుచేయబడినటువంటిది.

ప్రాథమిక స్థాయి నుండి వారికి చదవడం, రాయడం సొంతగ ఆలోచించే జ్ఞానాన్ని అలవాటు చేయడం, తమ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం కనుగొనేటట్టుగా ఈ పోటీ ప్రపంచంలో ఎక్కడాన్ని సిద్ధం చేయాల్సిన బాధ్యత గిరిజన ఉపాధ్యాయులందరికీ ఉన్నది. మండల పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులతో పోలిస్తే, నిజమైన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గిరిజన





ఉపాధ్యాయులు మాత్రమే ఉండడాన్ని మనం గమనించాలి, ఇక్కడ ఉన్నన్ని రైట్స్ మండల పరిషత్ ఉపాధ్యాయులకు లేవు కాబట్టి మనము నిజమైన గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను మన నెత్తి మీద ఈ ప్రాంతపు ఆకాంక్షలు ఆశయాలు అన్ని కూడా మన పనితనాన్ని బట్టి మన సమాజం మనల్ని గుర్తిస్తుంది కాబట్టి మన అందరం కూడా కార్యోన్ముఖులము గా సిద్ధంగా ఉండి మన సమాజాన్ని నడపవలసిన బాధ్యత మన మీదనే ఉన్నది.

ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా చరిత్ర పాఠాలను, వర్ధమాన అంశాలను జోడిస్తూ, భవిష్యత్ ప్రణాళికలను చూసుకునేలా గిరిజన విద్యార్థులను తయారు చేయాల్సిన అంశం ఎంతైనా ఉంది. మన పాఠశాలలకు వచ్చే విద్యార్థులు జీవన రేఖకు అత్యంత దిగుమనా జీవిస్తున్న పిల్లలే మన పాఠశాలలో జాయిన్ అవుతున్నారు. అంటే మనము చదువు ద్వారా యావత్ ప్రపంచాన్ని చూడగలి సామాన్య సామర్థ్యాన్ని అందిస్తూ భారతజాతిలో బలమైన శక్తిగా ఎదగడానికి తోడ్పాటు అందించవలసిన అవసరం ఉంది. వీళ్ళందరూ కూడా తమ తల్లిదండ్రులను వదిలి మన దగ్గరే ఎక్కువ సమయం గడుపుతారు కాబట్టి వీళ్ళ మెదడులలో సరైనటువంటి అంశాలను చూపించే ప్రయత్నం చేయాలి. తద్వారా ఉజ్వల భవిష్యత్తును పొందే విధంగా తీర్చిదిద్దుదాం.

ఆశ్రమము అంటేనే క్రమశిక్షణకు మారుపేరు కొన్ని వందల ఏళ్లుగా విద్యను ఆశ్రమాల ద్వారా పొందుతూ వస్తున్నారు. అదే పేరును మన పాఠశాలలకు పెట్టుకోవడం మూలంగా వారిలో మనం మంచి నడవడిక, వ్యక్తిత్వాన్ని, నీతి,నిజాయితీలను అలాగే దయ ధర్మం ఇతర గొప్ప వారిలో అలవర్చవలసిన బాధ్యత మన గిరిజన ఉపాధ్యాయులు అందరి పైన ఉన్నది. ఇలా మనం దేశంలో జాతిని నిర్మించడంలో కీలక పాత్ర వహించవలసిన పరిస్థితులు మనమీద ఆధారపడి ఉండడం వలన గిరిజన జాతి భవిష్యత్తు మన భుజస్కందాల మీద మోస్తున్నామనే సంగతి గుర్తెరిగి మసులుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గతంలో సాంప్రదాయపు 10o2 వ్యవస్థ ఉండేది. 21వ శతాబ్దపు డిమాండ్లకు అనుగుణంగా 5o3o3o4 విధానాన్ని ప్రత్యామ్నాయం చేయడం ద్వారా %చీజూ% నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రారంభ బాల్య విద్య, నైపుణ్య అభివృద్ధి, మరియు వృత్తి శిక్షణ పై దృష్టి పెడుతుంది. జీవితాంతము అభ్యాసంని ప్రోత్సహించడానికి మరియు సాంకేతికతను ఏకీకృతం చేయడానికి ఈ విధానం ప్రయత్నిస్తుంది. అంటే గతంలో ఉన్న విద్యా విధానం మూత పద్ధతిలో ఉన్నది జీవితంలో చక్కగా ఉపయోగించుకోలేని పరిస్థితులు మరియు ఎక్కువ నిరుద్యోగతకు అవకాశం కల్పిస్తున్నది అన్న భావనతో ఈ కొత్త నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా భారత దేశంలోని విద్యార్థులకు జీవసత్వాలన అందిస్తూ ఆర్థిక పరిపుష్టిని మరియు సాధించడానికి ఈ విద్యా విధానం తోడ్పడుతుందని భావించారు. ఈ విద్యా విధానంలో కేవలం గవర్నమెంట్ ఉద్యోగాలు గాక ప్రత్యామ్నాయ పనులు చేసుకుని జీవనాన్ని గడపడానికి అవకాశాన్ని కల్పిస్తున్నాయి వృత్తి నైపుణ్య శిక్షణలు. ఈ విషయాన్ని కూడా మనం గమనించవలసిన అవసరం ఉన్నది.

దేశంలో 6 నుంచి 14 సంవత్సరాల ఎండ్లలోపు ఉన్న బాలల అందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడానికి ఉద్దేశించిన చట్టమే ఈ విద్యా హక్కు చట్టం 2009 ఆగస్టు 28న రాష్ట్రపతి ఆమోదం పొందింది. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు నిధులను సమకూర్చే బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సమానంగా ఉంటుంది. విద్య హక్కు చట్టం ఉల్లంఘన గురైన పక్షంలో ఎవరైనా స్థానిక ప్రభుత్వాన్ని ఫిర్యాదు చేయవచ్చు. కాబట్టి ఆశ్రమ పాఠశాలలో రక్షణ కోసం మనం అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది పాఠశాలలో మన రక్షించుకుందాం.

**-డాక్టర్ మైపతి సంతోష్ కుమార్**

## తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి

**రాజేంద్రనగర్, జులై 4 నవభూమి) :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో తాసిల్దార్ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కార్యక్రమంలో 75 మంది కళ్యాణ లక్ష్మి, 426 షాది ముబారక్, మొత్తము 501 మందికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని, ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు. వివాహానికి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.న్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలోని ఆదర్శాల్ని, రాజ్యాంగ పరిరక్షణకు తీసుకుంటున్న నడకను ఈ సభ ప్రతిబింబిస్తోందని యువత పేర్కొంది.

# మున్నేరులో పడి ఇద్దరు యువకులు మృతి

## చిన్న మండవలో విషాదం

## ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు మృత్యువాత



**చింతకాని, నవభూమి, జూలై 4:** ప్రమాదవశాత్తు మున్నేరులో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని చిన్నమండ గ్రామంలో చోటుచేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న మండల గ్రామానికి చెందిన నలుగురు యువకులు క్రికెట్ ఆడి తమ దగ్గర ఉన్నటువంటి బైకు శుభ్రం చేసేందుకు మున్నేరులోకి వెళ్లి బైకు శుభ్రం చేసి ఒడ్డు మీద పెట్టి మున్నేర్లకు దిగి ఈత కొడుతుండగా ఒక్కసారిగా వరద ఉదృతమై వరద ప్రవాహానికి నలుగురు యువకులు కొట్టుకుపోయారు. నలుగురిలో గోపి అనే యువకుడు ఈత కొట్టడం రావడంతో ఇద్దరు యువకుల్ని సురక్షితంగా బయటికి పంపించి తమ తమ్ముడు కోసం మరల వెళ్ళగా వరద ప్రవాహం ఎక్కువ అవడంతో తమ తమ్ముడిని కాపాడబోయి తమ్ముడు భయంతో అన్నపై గట్టిగా పట్టుకొని ఊపిరి ఆడకుండా చేయడంతో వరద ప్రవాహంలో కొట్టుకుపోయి ఇద్దరు మృతి చెందారని తెలిపారు. గ్రామానికి చెందిన కాశీ మాల మృతి చెందిన యువకులు వివరాలు కాశీ మాల వెంకటి సుభద్ర దంపతుల కుమారులు కాశిమాల నాగ గోపి (22 ), కాశీ మాల నందకిషోర్ (18), మృతి చెందారు దీంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి జై కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు మృతి కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు విలపించిన తీరు గ్రామస్తులు కంటతడి పెట్టించింది. మృతదేహాలను స్థానిక పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఏఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. అంతకుముందు సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలకు బయటకు తీపించారు

# మేలైన విత్తన సేకరణలో జూలూరుపాడు పాఠశాల మేటి



**జూలూరుపాడు, జూలై 04 (నవభూమి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పండ్ల మొక్కలు,నీడనిచ్చేచెట్ల, ఆకుకూరలు, కూర గాయలు,చిరుధాన్యాలలో మేలైన విత్తన సేకరణ కార్యక్రమంలో విద్యార్థులకు పోటీ పెట్టారు. మండలంలో మూడు కాంప్లెక్స్ స్థాయిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కాకర్ల,పాపకొల్లు పాఠశాలల హెచ్ ఎం లు సంజీవ రావు,షేక్ మీరా సాహెబ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకి లాల్ హాజరై ప్రతిభ కనపరచిన స్థానిక విద్యార్థులు,ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.గెలుపొందిన పాఠశాలకు 5000 రూపాయలు ప్రోత్సహక నగదు బహుమతి లభించనుంది. విద్యార్థులను ప్రోత్సహిస్తూ విత్తన సేకరణకు విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ ఉమా,రామిశెట్టి శ్రీనివాసరావు,సూరపనేని శాంత కుమారి, ఉమా మహేశ్వరి, సునీత,లలిత ,అరుణకుమారి, శకుంతల రామనాథం,గురుమూర్తి,జివిఆర్ ప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, కృష్ణ,గుండా నాగ రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి, ప్రజలకు మేలు కలిగేలా సింగరేణి మైనింగ్

- భూగర్భ జలాల పెంపుదలకు 'నీటి బిందువు-జలసింధువు
- ఓసీ గనుల సమీప భూములకు సాగునీరు సరఫరా
- అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో సింగరేణి చర్యలను వివరించిన సీఎండీ బలరామ్




**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాలను పర్యావరణానికి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల, సమీప ప్రాంతాల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరఫున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ పర్యావరణకు హాని కల్పించని సర్ఫేస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి మైనింగ్ టెక్నాలజీలని వినియోగిస్తుందని, నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలుగా పెంచుతోందన్నారు ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలను నాటడం జరిగింది అన్నారు. బొగ్గు గనుల ప్రారంభం నుండి మూసివేత వరకు, ఆ తదుపరి కూడా మైన్ క్లోజర్ ప్లాన్ లను నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా అమలు జరుపుతున్నామని, యథాస్థితి పర్యావరణ పరిస్థితులకు, సమీప గ్రామాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి వచ్చే సుమారు 1,205 లక్షల కిలో లీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా మిగిలిన 820 లక్షల కిలో లీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుందని, వీటిలో 465 లక్షల కిలో లీటర్ల నీటిని సమీపంలోని చెరువులు, కుంటలలోకి పంపించడం జరుగుతుందని మిగిలిన 330 లక్షల కిలో లీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం మీద సింగరేణి సంస్థ అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతుందన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపుదల కోసం నీటి బిందువు-జల సింధువు అనే కార్యక్రమాన్ని చేపట్టి 62 కొత్త చెరువులను నిర్మించడం జరిగిందని, 45 పాత చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టామన్నారు. పాత గనులకు సంబంధించిన భవనాలలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. మూసివేసిన ఓపెన్ కాస్ట్ గనుల నీటి సంపులలో నీటి నిల్వను కొనసాగించడం ద్వారా సమీప ప్రాంతాలలో భూగర్భ జలాల పెంపుదల సాధ్యమైందన్నారు. సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశ శిక్షణలు ఉచితంగా అందించడం జరుగుతుందని, అలాగే ప్రతీ నెల సమీప గ్రామాల్లో ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

సింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనున్నదని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంప్ ల మీద కూడా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గనులకు సమీపంలోని గ్రామాలలో వ్యవసాయ అభివృద్ధి కోసం 20 వ్యవసాయ చెరువుల్లో పూడిక తొలగించడం జరిగిందని, సింగరేణి చేపట్టే భారీ ప్లాంటేషన్ పనులు ఇతర ఔట్ సోర్సింగ్ పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొత్తం మీద సింగరేణి సంస్థ పర్యావరణానికి కట్టుబడి, స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటిని ఇకపై కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి- 1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. సింగరేణితో పాటు కోల్ ఇండియా నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ వారు , టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిందాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఛైర్మన్ తో పాటు సింగరేణి తరఫున డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం

# పోరాటాల తీవ్రతను పెంచుతాం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్
- జిల్లా నూతన కమిటీని ప్రకటించిన సంఘం రాష్ట్ర నాయకులు ఫహీమ్





**కొత్తగూడెం జులై 4 నవభూమి ప్రతినిధి:** పాల్వంచలో ఇటీవల జరిగిన భద్రాద్రి జిల్లా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) నాలుగో మహాసభలో ఎన్నికైన నూతన ఆఫీస్ బేరర్లు, కౌన్సిల్ సభ్యులను శుక్రవారం శేషగిరిభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె ఫహీమ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్ కే షాహిద్, కార్యదర్శిగా వర్క అజిత్, సంయుక్త కార్యదర్శిగా ఎం వినయ్, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర బాబు, టి వినయ్, పవన్ కళ్యాణ్, సంజయ్, సహాయ కార్యదర్శులుగా గుండాల సృజన్, పవన్ సాయి, గుగులోత్ వంశి, బత్తుల సాయి, ఎన్ సాయికుమార్లతో పాటు మరో 36 మంది కౌన్సిల్, 18మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఫహీమ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లావ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.